వనం..మనం.. మనఊరి కోసం
RNI/APTEL/26/A3829
ప్రభ మనం
TELUGU DAILY తెలుగు డైలీ
Gmail: prabhamanam@gmail.com

విలేకరులు కావలెను.
WANTED... WANTED...
ఆంధ్ర, తెలంగాణ నుండి వెలువడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక ప్రభ మనం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జిలు, సీసీ ఇంఛార్జిలు మరియు మండల విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్: వి. లింగమూర్తి
9000367833, 8074937223

కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 86 | పేజీలు : 4 వెల రూ./-4 | email: prabhamanam@gmail.com | శనివారం 15-08-2026

## 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలు



- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన ఫైర్ వాహనాలకు జెండా ఊపిన సీఎం చంద్రబాబు
- వీటిలో ఫైర్ ఫైటింగ్ వాహనాలు, వాటర్ బౌజర్లు, క్విక్ రెస్పాన్స్ వెహికల్స్ ఉన్నాయి
- ప్రమాదాలకు వేగంగా స్పందించి ఆస్తి, ప్రాణనష్టాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు - మిగతా 2 లో

# తాగునీటికే తొలి ప్రాధాన్యతమివ్వాలి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రాష్ట్రంలో లోటు వర్షపాతం
- నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటినిల్వ, నీటి విడుదలపై సమీక్ష
- సమీక్షకు హాజరైన మంత్రి నిమ్మల, జలవనరులశాఖ ఉన్నతాధికారులు
- పోలవరంలో 89.9 శాతం సివిల్ పనులు పూర్తయినట్లు తెలిపిన అధికారులు



**అమరావతి :** రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని దిశానిర్దేశం చేశారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పనుల పురోగతి సహా వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల తదితర అంశాలపై చర్చించారు.ఎల్‌నినో - మిగతా 2 లో




## హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!

- జనసైనికులకు మరోసారి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం
- సోషల్ మీడియా వాడకంపై జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ మార్గదర్శకాలు
- వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం వాడొద్దని స్పష్టం
- పార్టీ క్రమశిక్షణ, అంతర్గత విషయాలపై 9 కీలక మార్గదర్శకాలు జారీ

**అమరావతి :** సోషల్ మీడియా వేదికగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వైఖరిపై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి కీలక - మిగతా 2 లో

# స్వాతంత్ర్య దినోత్సవ వేళ బాంబు బెదిరింపులు



- దిల్లీలో హై అలర్ట్- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు దిల్లీకి వరుస బాంబు బెదిరింపులు
- ఎర్రకోట, దిల్లీ విమానాశ్రయంతో పాటు కీలక ప్రాంతాలకు బెదిరింపులు
- ఒక మెయిల్‌లో ఖలిస్థాన్, 1984 అల్లర్ల ప్రస్తావన

**ఢిల్లీ :** స్వాతంత్ర్య వేడుకలకు ఒకరోజు ముందు దేశ రాజధాని దిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. దిల్లీ హైకోర్టు, ఎయిర్‌పోర్ట్ సహా పలు ప్రభుత్వ కార్యాలయాలకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వచ్చాయి. దీంతో భద్రతా బలగాలు అప్రమత్తమై విస్తృత తనిఖీలు చేపట్టాయి. అయితే ఇదంతా ఆకతాయిల పనేనని, ఇవన్నీ నకిలీ బెదిరింపులేనని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు ఎర్రకోటలో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఉదయం 11 గంటల 18 నిమిషాలకు దిల్లీ కంటోన్మెంట్ ఎస్‌డీఎం కార్యాలయానికి, ఆ తర్వాత - మిగతా 2 లో

## బంగ్లాదేశ్‌కు భారత రైల్వే కోచ్‌లు

- పదేళ్ల తర్వాత సరఫరా పునఃప్రారంభం
- దాదాపు దశాబ్దం తర్వాత బంగ్లాదేశ్‌కు భారత్ కోచ్‌ల సరఫరా పునఃప్రారంభం
- తొలి విడతగా 19 అత్యాధునిక బ్రాడ్ గేజ్ కోచ్‌ల డెలివరీ పూర్తి
- మొత్తం 200 కోచ్‌ల కొనుగోలు ప్రాజెక్టులో ఇది ఒక భాగం
- బంగ్లా రైల్వేలో పాత కోచ్‌ల స్థానంలో కొత్తవి ప్రవేశపెట్టడమే లక్ష్యం
- బంగ్లా ప్రభుత్వం, యూరోపియన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు నిధులతో ప్రాజెక్టు

**ఢిల్లీ :** దాదాపు ఒక దశాబ్ద కాలం విరామం తర్వాత భారత్ నుంచి బంగ్లాదేశ్‌కు ప్యాసింజర్ రైల్వే కోచ్‌ల సరఫరా మళ్లీ ప్రారంభమైంది. ఇందులో భాగంగా, 19 అత్యాధునిక బ్రాడ్-గేజ్ ప్యాసింజర్ కోచ్‌లతో కూడిన మొదటి బ్యాచ్‌ను సరిహద్దు - మిగతా 2 లో



## ఇరాన్ పోరులో అమెరికా బలగాల్లో మనోధైర్య సమస్య



- స్పందించిన రక్షణ మంత్రి
- హోర్ముజ్ పై నియంత్రణ సాధించామన్న ట్రంప్
- అమెరికా బలగాల్లో మనోధైర్యం క్షీణిస్తోందంటూ కథనాలు
- ఆ కథనాల్లో నిజం లేదన్న అమెరికా రక్షణ కార్యదర్శి

**ఢిల్లీ :** ఇరాన్‌తో సైనిక ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, హార్ముజ్ జలసంధిపై అమెరికా నియంత్రణ సాధించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో అమెరికా దళాలలో మనోధైర్యం క్షీణిస్తోందన్న కథనాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కథనాలను అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ తీవ్రంగా ఖండించారు. - మిగతా 2 లో

## సైన్యం కన్నా రైల్వేలపైనే కన్ను!




- భారత రైల్వే నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఐఎస్ఐ భారీ కుట్ర
- దాడులే కాకుండా, తప్పుడు సమాచారంతో భయాందోళనలు సృష్టించే పన్నాగం
- సైనిక స్థావరాల కంటే ఎక్కువగా రైల్వేలపై సమాచారం సేకరణ
- రూ.3,000 వంటి స్వల్ప మొత్తానికే ఏజెంట్ల నియామకం
- భారత రైల్వే స్టేషన్లలో నిఘా



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణకు కేబినెట్ నిర్ణయం

- ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో
- సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 సదస్సు
- సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటుకు నిర్ణయం

**హైదరాబాద్ :** సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో - మిగతా 2 లో


## నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు




- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో బయటి నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువయిందన్న రాజగోపాల్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో పార్టీలో రేగిన దుమారం
- తాను పార్టీ నేతలను విమర్శించలేదన్న మునుగోడు ఎమ్మెల్యే

# యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా విప్లవాత్మక మార్పు తీసుకొచ్చాం


- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో జ్యోతిబా పులే, సావిత్రీబాయి పులే దంపతుల విగ్రహావిష్కరణ
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- విద్యావ్యవస్థను సమూల ప్రక్షాళన చేశామన్న సీఎం



**హైదరాబాద్ :** ప్రజాపాలనలో మహాత్మా జ్యోతిబా పులే విధానాలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అన్నివర్గాలు ఒకేచోట చదువు, జీవించడం వల్ల కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందని చెప్పారు. చదువుతో తలరాత మారి సమాజంలో గుర్తింపు లభిస్తుందని వివరించారు. హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో బీసీ సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన జ్యోతిబా పులే, సావిత్రీబాయి పులే దంపతుల విగ్రహాలను రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పాఠశాలల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. ఏటా రూ.2,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ముందే క్రెడిట్ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది నుంచే దీన్ని అమలు చేస్తున్నామన్న ఆయన, కళాశాలల్లో అడ్మిషన్లు పొందాక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే నెల రోజుల్లోనే ఫీజు జమ అవుతుందని తెలిపారు.సాంకేతిక నైపుణ్యం ఉన్నవారికే ప్రపంచం - మిగతా 2 లో

# సంపాదకీయం

## చదివే యువతే... చైతన్య సమాజానికి పునాది!



నేడు డిజిటల్ ప్రపంచం అపారమైన అవకాశాలను అందిస్తోంది. స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్, కృత్రిమ మేధస్సు (ఏఐ) వంటి సాధనాలు జ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చాయి. అయితే సమాచారం ఎక్కువగా ఉండడం మాత్రమే సరిపోదు. దాన్ని విశ్లేషించే శక్తి, నిజానిజాలను గుర్తించే వివేకం, విలువలతో కూడిన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కూడా అవసరం. ఈ సామర్థ్యాన్ని పెంపొందించేది పుస్తక పఠనమే.మనకు సమాచారం ఎక్కువగానే వస్తోంది. కానీ జ్ఞానం కూడా అంతే బాగా పెరుగుతోందా? ఒక ఐదు నిమిషాల వీడియో కొంత సమాచారం ఇవ్వవచ్చు. ఒక సోషల్ మీడియా పోస్ట్ ఓ వార్తను చెప్పవచ్చు. ఒక ఏఐ సాధనం క్షణాల్లో సమాచారం ఇవ్వవచ్చు. కానీ, జీవితాన్ని అర్థం చేసుకునే లోతైన ఆలోచన, మానవీయ విలువలు, నిర్ణయ సామర్థ్యం, సృజనాత్మకత... ఇవి పఠనం ద్వారానే పెరుగుతాయి. అందుకే పుస్తకం కేవలం కాగితాల సమాహారం కాదు. అది ఒక నిశ్శబ్ద గురువు. అది మనతో వాదిస్తుంది, మనల్ని ప్రశ్నిస్తుంది, మనలోని బలహీనతలను చూపిస్తుంది, కొత్త ప్రపంచాలను పరిచయం చేస్తుంది. ఒక మంచి పుస్తకం చదివిన తర్వాత మనం అదే వ్యక్తిగా ఉండిపోము. మన ఆలోచనల్లో ఒక కొత్త కిటికీ తెరుచుకుంటుంది.డిజిటల్ ప్రపంచంలో పెరిగిన నేటి యువత వేగంగా నేర్చుకుంటుంది. కొత్త సాంకేతికతను స్వీకరిస్తుంది. ప్రపంచంతో క్షణాల్లో అనుసంధానం అవుతుంది. కానీ, ఈ తరానికి అవసరమైనది లోతుగా చదివే అలవాటు. ఎందుకంటే వేగంగా సమాచారాన్ని చూడటం ఒక నైపుణ్యం అయితే, లోతుగా చదవడం ఒక వ్యక్తిత్వం. మనం తరచూ ఒక మాట వింటున్నాం "పిల్లలు చదవడం తగ్గిపోయింది" అని. ఈ సమస్యను యువతపై నెట్టివేయడం సరికాదు. వారు పుస్తకాల నుంచి దూరం కాలేదు, పుస్తకాలను వారి జీవితానికి దగ్గరగా తీసుకురావడంలో మనం వెనుకబడ్డాం. ఒక యువకుడికి పుస్తకం అతని కలలకు, కెరీర్‌కు, జీవితానికి ఎలా ఉపయోగపడుతుందో చూపించిన రోజే అతను స్వయంగా గ్రంథాలయం వైపు నడుస్తాడు.ప్రతి ఇంట్లో ఒక చిన్న గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి. తల్లిదండ్రులు పిల్లలకు బహుమతిగా పుస్తకాలు ఇస్తూ వారిలో చదివే అలవాటు పెంచాలి. ఉపాధ్యాయులు తరగతి గదిలో పాఠ్య పుస్తకాలతో పాటు స్ఫూర్తిదాయక గ్రంథాలను పరిచయం చేయాలి. గ్రంథపాలకులు గ్రంథాలయాన్ని యువత ఆలోచనలు వికసించే జ్ఞానవేదికగా తీర్చిదిద్దాలి. ప్రభుత్వం కూడా పఠన సంస్కృతిని బలోపేతం చేసే విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆధునిక గ్రంథాలయాలు, డిజిటల్ వనరులు, ఈ--పుస్తకాలు, ఆడియో పుస్తకాలు, గ్రామీణ ప్రాంతాల్లో పఠన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. ఖాళీగా ఉన్న గ్రంథపాలక పోస్టులను భర్తీ చేయాలి. ఇవన్నీ యువతకు జ్ఞాన వాతావరణాన్ని కల్పిస్తాయి. జాతీయ గ్రంథపాలక దినోత్సవం (ఆగస్టు 12) సందర్భంగా రోజుకు కొంత సమయాన్ని పఠనానికి కేటాయిద్దాం.

## ఇరాన్ పోరులో అమెరికా బలగాల్లో మనోధైర్య సమస్య?

మొదటిపేజీ తరువాయి - ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'లో పరిస్థితులు క్షీణించాయంటూ వస్తున్న కథనాలు పూర్తిగా వాస్తవ దూరమని ఆయన స్పష్టం చేశారు.అయితే, మధ్యప్రాచ్యంలో ఇరాన్‌పై సుదీర్ఘంగా సాగుతున్న వైమానిక, నావికా దాడులు, కఠినమైన వాతావరణ పరిస్థితుల వల్ల అమెరికా వైమానిక, నావికా బలగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు అసోసియేటెడ్ ప్రెస్ వర్గాలు వెల్లడించాయి. హర్మూజ్ జలసంధి మార్గం ద్వారా వాణిజ్య నౌకల రాకపోకలను పునరుద్ధరించామని ట్రంప్ పేర్కొనగా... అమెరికా విధించిన ఆంక్షలు, దిగ్బంధనాన్ని అధిగమించేందుకు ఇరాన్ భద్రతా సవాళ్లను విసురుతూనే ఉంది. ఈ తరుణంలో మిలిటరీ దళాల్లో సరైన వసతులు, నిద్రలేమి, మానసిక ఒత్తిడికి సంబంధించి వస్తున్న వార్తలను అమెరికా రక్షణ శాఖ 'అతిశయోక్తి'గా అభివర్ణించింది.

## హద్దులు దాటొద్దు, భాష జాగ్రత్త!

మొదటిపేజీ తరువాయి - మార్గదర్శకాలు జారీ చేశారు. పార్టీ నేతలు, జనసైనికులు, వీర మహిళలు పోస్టులు పెట్టేటప్పుడు, వివిధ అంశాలపై స్పందించేటప్పుడు భాష విషయంలో సంయమనం పాటించాలని, పరిధి దాటవద్దని ఆయన స్పష్టంగా దిశానిర్దేశం చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం మాట్లాడటం, అసభ్య పదజాలం ఉపయోగించడం సరికాదని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో, ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న తరుణంలో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా వ్యవహరించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో మాట్లాడే సమయంలో పార్టీ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.రాజకీయ ప్రత్యర్థులు సోషల్ మీడియా ద్వారా పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించేందుకు చేసే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి కుట్రలను తిప్పికొట్టాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పార్టీ క్రమశిక్షణే అత్యంత కీలకమని, దానికి విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఈ ప్రకటన ద్వారా పార్టీ అధిష్ఠానం గట్టి హెచ్చరికలు పంపింది.ఇటీవల ఒంగోలులో టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డిల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం నడిచిన నేపథ్యంలో, పవన్ కల్యాణ్ తాజా మార్గదర్శకాలు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా విప్లవాత్మక మార్పు తీసుకొచ్చాం

మొదటిపేజీ తరువాయి - రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతోందన్న సీఎం, అలాంటి వారికి జర్మనీ, జపాన్, సౌత్ కొరియాలో ఉద్యోగాలు ఉన్నాయన్నారు. కృత్రిమ మేధ వల్ల నిపుణుల ఉద్యోగాలు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సంక్షోభాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలనే దానిపై అందరూ ఆలోచించాలన్నారు. అందుకే విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని నేర్పిస్తున్నామన్నారు. సాంకేతిక నైపుణ్యం సాధించిన వారికి జర్మనీ, జపాన్, సౌత్ కొరియా పంపిస్తామన్నారు. ఒలింపిక్స్‌లో మెడల్స్ సాధిస్తే ప్రభుత్వ ఉద్యోగం, నజరానాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు."మహనీయుల విగ్రహాలు చూసి వారి త్యాగాలు, స్ఫూర్తి పొందాలి. చదువే ఆయుధంగా మారుతుందని జ్యోతిబా పూలే గుర్తించారు. ప్రజా పాలనలో జ్యోతిబా పూలే విధానాలు కొనసాగిస్తున్నాం. చదువు ద్వారా తలరాత మారుతుంది, ఆత్మగౌరవం, సమాజంలో గుర్తింపు వస్తుంది. అన్ని వర్గాలు ఒకేచోట చదువు, జీవించడం ద్వారా కుల వ్యవస్థ నిర్మూలన సాధ్యం. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా విప్లవాత్మక మార్పు తీసుకొచ్చామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

## నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు

మొదటిపేజీ తరువాయి - కాంగ్రెస్ పార్టీలో బయట నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువైందంటూ తాను చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో రాజకీయ చర్చ నడుస్తున్న వేళ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఎక్కడా కాంగ్రెస్ పార్టీ నాయకులను కానీ, పార్టీని కానీ విమర్శించలేదని... విమర్శించబోనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని... భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధి కూడా ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతానని స్పష్టం చేశారు.పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా జెండా మోసిన అసలైన కాంగ్రెస్ నాయకులకు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రజాపాలనలో తగిన గుర్తింపు లభించాలనే ఉద్దేశంతోనే తాను మాట్లాడానని ఆయన చెప్పారు. సీమాంధ్ర పాలకులు, కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లో తెలంగాణ ప్రభుత్వం లేదా పార్టీ నడవకూడదని సూచించారు. ప్రజాపాలన అంటే కేవలం పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల కోసం కాదని... పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేయాలని స్పష్టం చేశారు.

# తాగునీటికే తొలి ప్రాధాన్యతమివ్వాలి

మొదటిపేజీ తరువాయి - ప్రభావం, లోటు వర్షపాతం, భూగర్భ జలాలు, తాగు నీటి సరఫరా, నిర్వహణా ప్రణాళిక, జలధార-జలహారతి కార్యక్రమాల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో అధికారులతో పలు అంశాల గురించి చంద్రబాబు చర్చించారు. 89.9 శాతం పనులు పూర్తి: పోలవరం ప్రాజెక్టులో నిన్నటి (గురువారం) వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తైనట్టు అధికారులు తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతున్నట్టు జలవనరుల శాఖ సీఎంకు వెల్లడించింది. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1,గ్యాప్-2లో పనులు శరవేగంగా చేపట్టినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రోడ్లు సహా పలు మౌలిక వసతుల పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు.ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్‌ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇటీవల కాలంలో 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు వచ్చినా పనులకు ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి కల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు.రెండు కాలువలకూ మంచి పేర్లను సూచించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు పర్యాటకం గానూ తీర్చిదిద్దాలన్నారు. డేటా సెంటర్లకు నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరే సరిపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో తాగు నీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆ తదుపరి పారిశ్రామిక అవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సమీక్షకు మంత్రి నిమ్మల రామానాయుడు, జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఉమ్మడి ప్రకాశం జిల్లా కరవు ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం కానుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.ఈ ప్రాజెక్ట్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పోలవరం-భద్రాచలం మధ్య రివర్‌బేస్ పర్యాటకం అభివృద్ధి చేసే యోచనలో ఉన్నట్లు నిమ్మల తెలిపారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నీటిని ఈ నెలాఖరులో అనకాపల్లికి తీసుకెళ్తామన్నారు. దీని ద్వారా ఉత్తరాంధ్రకు పుష్కలంగా నీరు వెళుతుందని, డేటా సెంటర్లు, పారిశ్రామిక అవసరాలకు 3 టీఎంసీలు సరిపోతాయని మంత్రి నిమ్మల వివరించారు. ప్రాధాన్యత ప్రకారం 36 ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సూపర్ ఎల్‌నినో దృష్ట్యా తాగునీటికే తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు.నీటి నిర్వహణలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పులిచింతలలో నీటినిల్వలో వాళ్లకు, మాకు చాలా తేడా ఉందని నిమ్మల పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకాలను గత ప్రభుత్వం పూర్తిగా వదిలేసిందని, వీటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నమన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టామన్నారు. వర్షాభావం వల్ల రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేయాలని సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. పట్టిసీమ నీళ్లే ఇప్పుడు కృష్ణా డెల్టాకు వరంగా మారాయన్నారు.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రవాహం బాగా తగ్గిందని, శ్రీశైలం, సాగర్‌కు వచ్చే నీటి ప్రవాహాలు తగ్గుతున్నాయని, పులిచింతలలో ప్రస్తుతం ఉన్న నీళ్లన్నీ గతేడాది నిల్వ చేసినవే అని తెలిపారు. ప్రాజెక్టులకు వర్షాలు, కాల్వల ద్వారా వచ్చే నీరు తగ్గుతోందని, పులిచింతల నుంచి రోజుకో టీఎంసీ తీసుకుంటే 20 రోజుల్లో ఖాళీ అవుతుందన్నారు. గోదావరి డెల్టాకు ప్రతిరోజు 15 వేల క్యూసెక్కులు వెళ్తోందని, నీళ్లను నిల్వ చేసుకోకుంటే తాగునీటికి సమస్యలు వస్తాయని హెచ్చరించారు. ముందుచూపు లేకుండా సాగుకు వదిలేస్తే అనేక కష్టాలు వస్తాయని, సాగర్‌కు నీళ్లు బాగా వస్తే సాగునీటికి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేళ బాంబు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి - ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్-3 కి, జామ్‌నగర్ హౌస్‌కు, సాకేత్ ఎస్‌డీఎం కార్యాలయానికి, ఝండే వాలన్‌కు వరుసగా బాంబు బెదిరింపు కాల్స్, ఈ-మెయిల్స్ వచ్చాయి. ఢిల్లీ హైకోర్టులో మధ్యాహ్నం 02:11 నిమిషాలకు పేలుడు జరుగుతుందని మెయిల్ రావడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఢిల్లీ పోలీసుల ఆధ్వర్యంలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఈ ప్రాంతాలకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించకపోవడంతో ఇవి కేవలం నకిలీ బెదిరింపులేనని పోలీసులు నిర్ధారించారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.ఢిల్లీ హైకోర్టుకు వచ్చిన బెదిరింపు మెయిల్‌లో ఢిల్లీ ఖలిస్థాన్ అవుతుందని ఆగంతకులు హెచ్చరించారు. ఆగస్టు 15న బాంబుదాడులు చేస్తామని బెదిరించారు. 1984 సిక్కు వ్యతిరేక హింసాకాండకు బాధ్యులైన కాంగ్రెస్ నేతలపై చర్య తీసుకోవాలని మెయిల్‌లో డిమాండ్ చేశారు. ఖాకీ యూనిఫాంలో వచ్చే వ్యక్తులు ఎర్రకోటలో పేలుళ్లకు పాల్పడతారంటూ హెచ్చరించారు. ఖలిస్థాన్ మద్దతుదారులు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారని ఢిల్లీ నుంచి అంబాలా వైపు వెళ్లే రైలును లక్ష్యంగా చేసుకుంటామని మెయిల్‌లో ఆగంతకులు పేర్కొన్నారు. పంజాబీ భాషను ఇంగ్లీష్‌లో రాసి ఢిల్లీ హైకోర్టు, హైకోర్టు రిజిస్ట్రార్, హైకోర్ట్ బార్‌కు ఆగంతకులు మెయిల్ పంపారు. దీంతో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.మరోవైపు శనివారం ఎర్రకోటలో జరిగే 80వ స్వాతంత్ర్య వేడుకలకు ఢిల్లీ పోలీసులు బహుళ అంచెల భద్రతను ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతినుద్దేశించి ప్రసంగించనున్న నేపథ్యంలో ఎర్రకోట పరిసరాలను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో భాగంగా భద్రతా ఏజెన్సీలు ముందుగానే సమన్వయంతో మాక్ డ్రిల్స్ కూడా నిర్వహించాయి. ఎర్రకోట లోపల, బయట ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వీడియో అనలిటిక్స్‌తో కూడిన వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాలను అమర్చారు. కంట్రోల్ రూమ్ ద్వారా అనుమానాస్పద కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రత్యేక రెస్పాన్స్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఎర్రకోటతో పాటు ఢిల్లీలోని ప్రధాన కూడళ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర సున్నిత ప్రాంతాల్లోనూ తనిఖీలు ముమ్మరం చేశారు. వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, తనిఖీల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రతి ప్రదేశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.అయితే, స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు ఢిల్లీలో బాంబు బెదిరింపు రావడం ఇదే మొదటిసారి కాదు. అంతకుముందు, ఆగస్టు 3న, ఢిల్లీ మేయర్ కార్యాలయానికి బాంబు బెదిరింపు ఈమెయిల్ రాగా, ఢిల్లీలోని పలు పాఠశాలలకు, ఢిల్లీ హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. జులైలో, ఎర్రకోటకు సంబంధించి కూడా ఒక బాంబు బెదిరింపు వచ్చినట్లు నివేదికలు పేర్కొన్నాయి. కానీ విచారణలో అవన్నీ నకిలీవని తేలింది.

# సైన్యం కన్నా రైల్వేలపైనే ఐఎస్ఐ కన్ను!

మొదటిపేజీ తరువాయి - దేశానికి జీవనాడి అయిన భారతీయ రైల్వే వ్యవస్థపై పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ (ఐఎస్ఐ) భారీ కుట్రకు తెరలేపినట్లు భారత నిఘా వర్గాలు సంచలన విషయాలు వెల్లడించాయి. రైల్వేలు ఇటీవల కాలంలో ఉగ్రవాదుల ప్రధాన లక్ష్యంగా మారాయని, దేశవ్యాప్తంగా భయాందోళనలు సృష్టించేందుకు ఐఎస్ఐ ఒక పక్కా వ్యూహంతో ముందుకెళుతోందని ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) తన నివేదికలో హెచ్చరించింది. స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో ఈ హెచ్చరికలు తీవ్ర ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.ఐబీ అధికారుల ప్రకారం.. ఐఎస్ఐ తన గూఢచర్య కార్యకలాపాలను ప్రధానంగా భారత సైన్యం, రైల్వేలపైనే కేంద్రీకరించింది. అయితే, ఇటీవలి కాలంలో ఈ వ్యూహంలో స్పష్టమైన మార్పు కనబడుతోంది. సైనిక స్థావరాలపై సమాచారం సేకరణ దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగా ఉండగా, రైల్వేలపై మాత్రం తక్షణ దాడులు చేయాలనే ఉద్దేశంతో సమాచారాన్ని సేకరిస్తున్నారు. దేశ రవాణా వ్యవస్థకు రైల్వేలు వెన్నెముక అని, వాటిని దెబ్బతీస్తే ప్రజల్లో తీవ్ర భయాందోళనలు సృష్టించవచ్చని ఐఎస్ఐ భావిస్తోంది.ఈ కుట్రలో భాగంగా ఐఎస్ఐ రెండు రకాల వ్యూహాలను అమలు చేస్తోంది. ఒకటి, రైల్వే స్టేషన్లు, ట్రాక్‌లపై నేరుగా దాడులు చేయడం. రెండోది, ప్రజలను మానసికంగా దెబ్బతీసేందుకు 'మైండ్ గేమ్స్' ఆడటం. ఇందుకోసం ప్రత్యేకంగా కొందరిని నియమించుకుని, రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో బాంబు బెదిరింపుల వంటి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయిస్తున్నారు. ఇలాంటి పుకార్లతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగి, ఎలాంటి దాడి లేకుండానే భారీ ప్రాణనష్టం కలిగించవచ్చని అధికారులు విశ్లేషిస్తున్నారు.ఈ కుట్ర కోసం గత ఏడాది కాలంగా ఐఎస్ఐ నిఘాను పది రెట్లు పెంచింది. కేవలం రూ.3,000 వంటి స్వల్ప మొత్తానికే కొందరు యువకులను ఏజెంట్లుగా నియమించుకుని, వారి ద్వారా రైల్వే స్టేషన్లలోని కీలక ప్రదేశాలను ఫొటోలు తీయించడం, భద్రతా ఏర్పాట్లను అంచనా వేయించడం వంటివి చేస్తోంది.మరింత పక్కాగా సమాచారం కోసం కొన్ని రైల్వే స్టేషన్లలో సోలార్ పవర్ ఆధారిత సీసీటీవీ కెమెరాలను కూడా రహస్యంగా ఏర్పాటు చేయించినట్లు దర్యాప్తులో తేలింది. ఒక్కో కెమెరా అమర్చినందుకు రూ.5,000 నుంచి రూ.10,000 వరకు చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ దాడులకు ఇస్లామిస్ట్ గ్రూపులతో పాటు పంజాబ్, హర్యానాల్లో రైల్వేలను లక్ష్యం చేసుకునేందుకు 'బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్' (బీకేఐ) వంటి సంస్థలను కూడా ఐఎస్ఐ వాడుకుంటోందని తెలిసింది.ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సమయంలో భద్రతా బలగాలు ఢిల్లీపై ఎక్కువగా దృష్టి సారిస్తాయని, ఇదే అదనుగా రైల్వే వ్యవస్థపై దాడికి ఉగ్రమూకలు ప్రయత్నించవచ్చని ఐబీ హెచ్చరించింది. దీంతో ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లోని రైల్వే స్టేషన్లలో హై అలర్ట్ ప్రకటించి భద్రతను కట్టుదిట్టం చేశారు.

## 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలు



మొదటిపేజీ తరువాయి - వేసింది. రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సెస్ రోడ్డులో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన అగ్నిమాపక వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు మరింత వేగంగా, సమర్థవంతంగా స్పందించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టారు.కొత్తగా సమకూర్చిన ఈ వాహనాల్లో గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు 25 అధునాతన ఫైర్ ఫైటింగ్ వాహనాలు, భారీ ప్రమాదాల సమయంలో నిరంతరాయంగా నీటిని సరఫరా చేసేందుకు 14,000 లీటర్ల సామర్థ్యం గల 20 వాటర్ బౌజర్లు ఉన్నాయి. వీటితో పాటు ఇరుకైన, రద్దీ ప్రదేశాల్లోకి వేగంగా చేరుకునేందుకు 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ వాహనాలను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ వాహనాలను 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేశారు.అగ్నిమాపక శాఖను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం మొత్తం మూడు దశల్లో రూ.252.86 కోట్లతో ప్రణాళికను అమలు చేస్తోంది. తొలి దశలో భాగంగా ఇప్పటికే రూ.33 కోట్లతో 65 వాహనాలను అందుబాటులోకి తీసుకురాగా, తాజా ప్రారంభోత్సవం రెండో దశకు చెందింది. మూడో దశలో మరిన్ని వాహనాలతో పాటు అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయనున్నారు. వాహనాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త ఫైర్ స్టేషన్ల నిర్మాణం, 36 పాత స్టేషన్ల ఆధునికీకరణ పనులు కూడా జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వాహనాల పనితీరు, ప్రత్యేకతలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రమాదాలకు త్వరితగతిన స్పందించి, ప్రాణ, ఆస్తినష్టాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టినట్లు వారు తెలిపారు.

## బంగ్లాదేశ్‌కు భారత రైల్వే కోచ్‌లు

మొదటిపేజీ తరువాయి - ద్వారా బంగ్లాదేశ్‌కు పంపినట్లు అక్కడి స్థానిక మీడియా శుక్రవారం వెల్లడించింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేదిగా నిలుస్తోంది.ఈ కోచ్‌లను పంజాబ్‌లోని కపుర్తలా రైల్ కోచ్ ఫ్యాక్టరీ (=ఙఖీ)లో తయారు చేశారు. బంగ్లాదేశ్ రైల్వే వ్యవస్థను ఆధునికీకరించే లక్ష్యంతో 200 కొత్త ప్యాసింజర్ కోచ్‌లను కొనుగోలు చేసే ప్రాజెక్టులో భాగంగా ఈ సరఫరా జరిగింది. బంగ్లాదేశ్‌లోని 'డైలీ సన్' పత్రిక కథనం ప్రకారం, ఈ కొత్త కోచ్‌ల రాకతో నైరుతి ప్రాంతంలో, ముఖ్యంగా పద్మ రైలు వంతెన మీదుగా నడిచే రైల్వే సేవలు మరింత సమర్థవంతంగా, నమ్మకంగా మారనున్నాయి.మొత్తం 200 బ్రాడ్-గేజ్ కోచ్‌ల కొనుగోలు కోసం బంగ్లాదేశ్ 2022లో ఒక ప్రాజెక్టును ప్రారంభించింది. దీని అంచనా వ్యయం 1,704.66 కోట్ల బంగ్లాదేశ్ టాకాలు కాగా, ఇందులో దాదాపు 1,331 కోట్ల టాకాలను యూరోపియన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఙ×దీ) రుణంగా సమకూరుస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ రైల్వే, భారత ప్రభుత్వ రంగ సంస్థ రైట్స్ లిమిటెడ్ (=×ఙఖూ) మధ్య ఈ ఏడాది మే నెలలో ఢాకాలో ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందం ప్రకారం, రైట్స్ సంస్థ కేవలం కోచ్‌లను సరఫరా చేయడమే కాకుండా, వాటి డిజైన్, విడిభాగాలు, సిబ్బందికి శిక్షణ వంటి సాంకేతిక సహాయాన్ని కూడా అందించాల్సి ఉంటుంది. కోచ్‌ల సరఫరాకు 36 నెలలు, ఆ తర్వాత 24 నెలల వారంటీ వ్యవధి ఉంటుంది. అయితే, 2022 మార్చిలో ప్రాజెక్టుకు ఆమోదం లభించినా, ఒప్పందం కుదరడానికి రెండేళ్లకు పైగా సమయం పట్టింది. తాజాగా ఒప్పందం అమల్లోకి రావడంతో కపుర్తలా ఫ్యాక్టరీలో తయారైన తొలి బ్యాచ్ బంగ్లాదేశ్‌కు చేరింది. ఈ బ్యాచ్‌లో 3 ఏసీ స్లీపర్ కోచ్‌లు, 3 ఏసీ చైర్ కార్లు, 11 నాన్-ఏసీ చైర్ కార్లు, 2 పవర్ కార్లు ఉన్నాయి.చివరిసారిగా 2015-16లో భారత్ 120 కోచ్‌లను బంగ్లాదేశ్‌కు సరఫరా చేసింది. చాలా కాలంగా పాత కోచ్‌లతో ఇబ్బందులు పడుతున్న బంగ్లాదేశ్ రైల్వే, ఈ కొత్త కోచ్‌లతో తమ సేవలను మెరుగుపరచుకోవాలని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణకు కేబినెట్ నిర్ణయం



మొదటిపేజీ తరువాయి - తెలంగాణ రైజింగ్2.0 సమ్మిట్, స్మార్ట్ రేషన్ రేషన్‌కార్డుల పంపిణీ, సన్నవడ్లకు సబ్సిడీ సహా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి మంత్రివర్గ సమావేశ నిర్ణయాలను వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. డిసెంబర్ 7,8,9 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి అధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. గత ఏడాది తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ ఆవిష్కరించినట్లే ఈసారి ఇన్వెస్ట్ థీమ్‌తో తెలంగాణ సదస్సు నిర్వహణను మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ఆవిష్కరించింది. ప్రధానంగా మన రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందని మంత్రులు వివరించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రంలో రేషన్‌కార్డుదారులకు స్మార్ట్‌రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అందుకు సంబంధించి అన్ని జిల్లాల్లోనూ ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 2.81 కోట్ల మంది రేషన్ కార్డు లబ్ధిదారులుంటే, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. తెలిపారు. 62 లక్షల మందికి కొత్తగా లబ్ధి చేకూర్చిందన్నారు. రాష్ట్రంలో ఈరోజుకు మొత్తం 3.42కోట్ల మంది రేషన్ లబ్ధిదారులున్నారని చెప్పారు. వీరికి స్మార్ట్ కార్డుల జారీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు.వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, ఆ ఏడు రకాల సాగును పెంచడానికి రైతులకు అవగాహన కల్పించాలని కేబినేట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని కేబినేట్ తీర్మానించింది.కేంద్రం కొనుగోలు చేయగా మిగతా 17.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ-వేలం ద్వారా విక్రయించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇటీవల మొక్కజొన్న వేలంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం రాబట్టుకున్న నేపథ్యంలో ఈ మిగులు ధాన్యానికి కూడా క్వింటాలుకు రూ.2389 బేసిక్ ప్రైస్ నిర్ణయించి ఈ వేలం (వ-ూబఝఱశీఅ) ద్వారా ధాన్యం అమ్మాలని మంత్రివర్గం నిర్ణయించింది.రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో చేర్చేందుకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం పరిశ్రమల శాఖ పరిధిలో ఉన్న వీటన్నింటినీ ఇకపై శక్తి శాఖ పరిధిలోకి విలీనం చేసేందుకు తీర్మానించింది.

## శ్రావణమాసంలో శ్రీశ్రీశ్రీ ఉరుకుంద ఈరన్న స్వామివారిని దర్శించుకున్న బుట్టా దంపతులు






**కౌతాళం,ఆగస్టు,14,ప్రభ మనం:** పవిత్ర శ్రావణమాసం సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారు, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు శ్రీశ్రీశ్రీ ఉరుకుంద ఈరన్న స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలతో పాటు కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో సుభిక్షంగా వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరిపై స్వామివారి దివ్య కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని బుట్టా దంపతులు మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రాంకోటేశ్వరరెడ్డి గారు, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై సీఎం సానుకూల నిర్ణయం తీసుకోవాలి

పీఆర్సీ, ఐఆర్, డీఏలపై ఉద్యోగుల ఎదురుచూపులకు తెరదించాలి.



**ఎమ్మిగనూరు, ఆగస్టు,14,ప్రభ మనం:** ఎస్ టి యు ఎమ్మినూరు ప్రాంతీయ కార్యాల యంలో ఎమ్మిగనూరు తాలూకా కన్వీనర్ బాబయ్య అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలి.

అన్ని రాష్ట్రాలతో సమానంగానే జీతాలు తీసుకుంటున్నాంలి

రాష్ట్రంలో జీతాల పద్దు విషయంలో బాధ్యత ప్రభుత్వాలదే

సొంత రెవెన్యూ మొత్తం ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లకే ఖర్చవుతుందని చెప్పడం భావ్యంకాదు,

**STU AP** రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎ. తిమ్మన్న

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఎదుర్కొంటున్న సమస్యల్ని సత్వరమే పరిష్కరించాలని.. తక్షణమే 12వ పీఆర్సీ కమిషన్ను నియమించి, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఎజు నుంచి మినహాయింపు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎస్టియు రాష్ట్రఉపాధ్యక్షుడు గ్రా.అడివన్న అన్నారు. ఈ కార్యక్రమంలో జి.నాగరాజు, జి.బసవరాజు, బి.వెంకటేశ్వర్లు, ఈ.రామచంద్ర, ఎం.నాగరాజు, భాగ్యరాజు, జగదీష్, తిమ్మరాజు, గురుసాగర్, చిన్నతిమ్మన్న ఇతర నేతలు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి



**తుగ్గలి, ఆగస్టు 14 ( ప్రభ మనం,న్యూస్ ):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తుగ్గలి మండలంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు రాతన, స్వర్ణ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాల ప్రాంగణాల్లో అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవోబి. మారుతి ప్రసాద్,ఏపీవో హేమ సుందర్ , ఈ ఓఆర్ డి శ్రీహరి,మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, వాటికి క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించి, అవి పెద్దవయ్యే వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. తుగ్గలిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్లు అమర్నాథ్, కిరణ్, రోజారమణితో పాటు వీవీజీ రామ్జీ సీనియర్ మేటీలు అరవ బీముడు, చిలకల శేఖర్, బెస్ట్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రాతన, స్వర్ణ గ్రామాల్లోని వార్డు కార్యాలయాల పరిసరాల్లో కూడా మొక్కలు నాటారు. కార్యక్రమంలో వార్డు అధికారి టెక్నికల్ అసిస్టెంట్ ఎన్. శాంతరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, పంచాయతీ అభివృద్ధి అధికారి శివ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పచ్చదనం పెంచేందుకు ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే 'ఇంటింటికి టీడీపీ ' లక్ష్యం




**తుగ్గలి, ఆగస్టు 14 ( ప్రభ మనం న్యూస్)** మండల పరిధిలో, రాంపురం గ్రామంలో,ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మాజీ జిల్లా చైర్మన్ బత్తిన వెంకట్రాముడు, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు అప్ప వేణు,అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో,నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని అర్హుల వివరాలను సేకరించి సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరిస్తున్నామని తెలిపారు.స్త్రీశక్తి పథకం, తల్లికి వందనం వంటి పథకాలపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు. ప్రతి ఇంటికి సమయం కేటాయించి ప్రజలతో మాట్లాడడం ద్వారా వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటపతి, వెంకటస్వామి,దేవేంద్ర,అప్పా వేణు,ఎద్దులదొడ్డి శ్రీనివాసులు, చక్రపాణి, మల్లయ్య చంద్రయ్య మద్దికేరి ,రాము, నాగార్జున , , రాజేంద్ర గౌడ్,కోటేశ్వర గౌడ్,చంద్రశేఖర్,అక్బర్,జానకి రమి రెడ్డి,రంగస్వామి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి ఇంటి దగ్గర మొక్కలు నాటి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

ఎంపీడీవో ప్రభావతి దేవి

ఎంపీపీ శ్రీవిద్య, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి

మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకుందాం




**పెద్దకడబూరు,ఆగస్టు 14,ప్రభ మనం:** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఇంటి వద్ద, పొలాల వద్ద మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని మన ఆరోగ్యాలను కాపాడుకోవాలని మండల కేంద్రమైన పెద్దకడబూరు లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో ప్రభావతి దేవి, ఎంపీపీ శ్రీవిద్య, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మొక్కలను మనం సంరక్షిస్తే..మొక్కలు మనల్ని సంరక్షిస్తాయి. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలి.ప్రతి రైతు తన పొలంలో అవకాశం ఉన్న చోట చెట్లు నాటాలి" అని ఆయన సూచించారు.రైతులు ముఖ్యంగా పొలాల గట్ల వెంట,ఇంటి పరిసరాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ చేసి మన చుట్టూ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడంతో పాటు ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేశారు. ఇంటి వద్ద,పొలం వద్ద చెట్లు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.మొక్కలు నాటడమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు పోసి,సంరక్షించాలని ప్రజలకు తెలిపారు.వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు."ఒక్క మొక్క. ఒక కుటుంబానికి నీడ,ఒక గ్రామానికి పచ్చదనం,భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనం" అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రశేఖర్,ఈసీ ఖాదర్ బాషా,పంచాయతీ సెక్రెటరీ మంజునాథ్,ఫీల్డ్ అసిస్టెంట్ మంచోది రామన్న,స్వచ్ఛభారత్ అధికారి సిబ్బంది సి. నారాయణ,మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

మంత్రాలయం టీడీపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి





**మంత్రాలయం , ఆగస్టు 14,మనం న్యూస్ ;-** స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు . స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రత్యేక అధికారి అనురాధ , ఎమ్మార్వో రమాదేవి , ఎంపిడిఓ నూర్జహాన్, డిప్యూటీ ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి ,ఎంఈఓ రాగన్నల తో కలిసి జాతీయ జెండాలను పట్టుకొని హై స్కూల్ నుండి రాఘవేంద్ర కూడలి వరకు విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యువతలో దేశభక్తి ,జాతీయ సమైక్యత భావాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రతి పౌరుడు తన ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారుల , టిడిపి నాయకులు తో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అనంతరం టిడిపి నాయకులు ఆయనకు కప్పి పూల మాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు రాజారెడ్డి , టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ హరిప్రసాద్, టిడిపి మండల అధ్యక్షుడు ఎస్ ఎం గోపాల్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ చావిడి వెంకటేష్ , పవన్ కుమార్, కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్, డిసి తిమ్మప్ప మంత్రాలయం టిడిపి పట్టణ అధ్యక్షుడు వరదరాజులు , టిడిపి నాయకులు అశోక్ రెడ్డి, చిన్న బీమా ,రవి , ఆర్కె రఘు, గుడిసె రాజన్న, మంగలి మల్లి , తదితర టిడిపి నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్‌పై తాడోపేడో తేల్చుకోవాలి

2029లో 'ఓటు మనదే.. సీటు మనదే'

నినాదంతో బరిలోకి దిగుతాం

బీవీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తలారి వాల్మీకి

అంజి హెచ్చరిక




**తుగ్గలి ఆగస్టు 14 ( ప్రభ మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్లో వాల్మీకి/బోయ సామాజిక వర్గానికి ఎస్టీ రిజర్వేషన్ను పునరుద్ధరించకపోతే ఇక రాజకీయ పార్టీలను ఉపేక్షించే ప్రసక్తే లేదని బోయ వాల్మీకి సమితి (బీవీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు తలారి వాల్మీకి అంజి హెచ్చరించారు. ప్యాపిలిలో ఎంవీఆర్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైవే దిగ్బంధం, రాస్తారోకో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్పై హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అంశాన్ని పక్కన పెట్టడం తీవ్ర అన్యాయమన్నారు. 2014, 2019, 2024 ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. వాల్మీకి సమాజాన్ని కేవలం ఓటు బ్యాంకుగా చూడటం ఇకపై సాగదని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో సత్తా చూపిస్తాం,ఇప్పటికైనా వాల్మీకులకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 2029 ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా వాల్మీకి సమాజం ఐక్యంగా నిలిచి 'ఓటు మనదే.. సీటు మనదే' నినాదంతో స్వతంత్ర అభ్యర్థులను బరిలోకి దింపుతామని హెచ్చరించారు. ఎస్టీ రిజర్వేషన్ను 2029లోపు అమలు చేసే పార్టీకి వాల్మీకి సమాజం అండగా నిలిచి గెలిపించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీవీఎస్ డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు చనుగొండ్ల సూరన్న, డోన్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు హరి, ప్యాపిలి యూత్ మండల అధ్యక్షుడు రాజేష్, తుగ్గలి యూత్ మండల అధ్యక్షుడు నల్లగుండ్ల రవి, యూత్ మండల కార్యదర్శి శభాష్పురం సుధాకర్, పత్తికొండ బీవీఎస్ నాయకులు నాగన్న, సూరి తదితరులు పాల్గొన్నారు




## సీసీరోడ్డు పనులను పరిశీలించిన టీడీపీ ఇన్చార్జ రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం , ఆగస్టు 14,మనం న్యూస్ ;-** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని రామచంద్ర నగర్ కాలనీలోని టావర్ ఏరియా లో దాదాపు రూ.10 లక్షల తో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను మంత్రాలయం ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామాల్లో ప్రతి కాలనీలో సీసీరోడ్డు ఉండాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు గుర్తు వస్తారన్నారు. అనంతరం కాలనీ వాసులు విద్యుత్ స్థంభాలు , నీటి సమస్య ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో ఉపేంద్ర రెడ్డి , టీడీపీ యువ నాయకులు రాజారెడ్డి ,మండలాధ్యక్షులు ఎస్ఎం గోపాల్ రెడ్డి , క్లస్టర్ ఇన్చార్జ్ చావిడి వెంకటేష్ , మంత్రాలయం పట్టణ అధ్యక్షుడు వరదరాజు , టీడీపీ నాయకులు అశోక్ రెడ్డి , చిన్నభీమ , గుడిసె రాజన్న , ఆర్కే రఘు , మేకల నరసింహ , తదితరులు ఉన్నారు.

ప్రభ మనం TELUGU DAILY
Gmail: prabhamanam@gmail.com
RNI/APTEL/26/A3829
శనివారం 15-08-2026

## పొట్లపల్లి కమల మనోహర్‌రావుపై డాక్యుమెంటరీ



పొట్లపల్లి కమల మనోహర్‌రావు డిసెంబర్ 20, 1919న జన్మించారు. స్వగ్రామం అశ్వరావుపల్లి (రఘునాథపల్లి మండలం, జనగాం జిల్లా). ఆయన నిజాం ప్రభుత్వంలోని సామాజిక సంక్షేమశాఖలో పనిచేశారు. ఆదివాసీ సమూహాల అభివృద్ధి కోసం, ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖ ఏర్పాటుకు కృషిచేసి సాధించారు. 1966లో గిరిజన సంక్షేమశాఖ స్థాపించినపుడు ఆయన దాని మొదటి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి 1975లో పదవీ విరమణ వరకు ఆదివాసీల జీవన విధానం మెరుగుపరచడం కోసం ఎంతో కృషి చేశారు. 'సింగిల్ విండో' పరిపాలనా సూత్రాన్ని ప్రవేశపెట్టిన శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు. ఆదిలాబాద్ గోండు ఆదివాసీలపై అధ్యయనం చేసిన ప్రొఫెసర్ హైమండార్ఫ్ కమల మనోహర్‌రావు సేవలను గుర్తించి, అభినందిస్తూ కొన్ని లేఖలు కూడా రాశారు. గోండులకు భూమి హక్కు, పట్టాలూ లభించడంలో కమల మనోహర్ రావు కృషి కూడా ఉంది. ఆయనపై ఒక డాక్యుమెంటరీ అధ్యయనం చేస్తున్నాం. ప్రభుత్వ అధికారిగా గిరిజన సంక్షేమానికి ఆయన చేసిన కృషికి సంబంధించిన వివరాలన్నీ సేకరించదలచుకున్నాము. ఆయనకు సంబంధించిన సమాచారం, ఆర్టికల్స్, పుస్తకాలు ఉంటే మాకు తెలియచేయాలని కోరుతున్నాం. ఆయనతో పరిచయం ఉన్నవారు ఆ జ్ఞాపకాలను పంచుకోదలిస్తే, మేమే వచ్చి ఆ వివరాలు రికార్డు చేసుకుంటాము.

## ఉదయాన్నే ఇవి తింటున్నారా.. జాగ్రత్త..



ఉదయాన్నే అల్పాహారం తినడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన అల్పాహారంతో మీ రోజును ప్రారంభించాలి. సరైన పోషకాలు లేని అల్పాహారం తీసుకుంటే రోజంతా అలసటగా ఉంటుంది. ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, అల్పాహారంను సమతుల్యంగా ఎంచుకోవాలి. అలా కాకుండా ఉదయాన్నే వీటిని తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### పాలతో తృణధాన్యాలు

చాలా మంది పాలలో తృణధాన్యాలు వేసుకోని తింటుంటారు. వీటిని ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. కానీ ఇలా తినడం మంచిది కాదు. ఎందుకంటే తృణధాన్యాలలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచేస్తుంది. దీని వల్ల త్వరగా ఆకలేస్తుంది, అంతే కాదు దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

### బ్రెడ్‌జి

చాలామంది బ్రెడ్ మంచిదని అల్పాహారంగా దీనిని తీసుకుంటుంటారు. కానీ, ఇది జీర్ణ సమస్యలను తెస్తుంది. బ్రెడ్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్ కాబట్టి ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తేలా చేస్తుంది. పైగా దీన్ని తిన్న తర్వాత త్వరగా ఆకలేస్తుంది.


### బాగెల్స్‌జి

బాగెల్స్ కూడా ప్రాసెస్ చేసిన పిండితో తయారవుతాయి. వీటిలో ఫైబర్ లేకపోవడంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. అల్పాహారంగా తింటే రక్తంలో చక్కెర మితిమీరినంతగా పెరగొచ్చు. దాంతో పాటు రోజంతా మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది.

### ఫ్రూట్ జ్యూస్

చాలా మంది అల్పాహారంగా ఫ్రూట్ జ్యూసులు తీసుకుంటారు. అయితే, చాలా పండ్ల రసాల్లో చక్కెర శాతం అధికంగా ఉంటుంది. పైగా, పండ్లను రసం చేసేటప్పుడు వాటిలో ఉండే ఫైబర్ పోతుంది. ఫైబర్ లేకపోతే, జ్యూస్ తాగిన వెంటనే రక్తంలో చక్కెర పెరుగుతుంది. దీని బదులు తాజా పండ్లు తినడం మంచిది. ఆరోగ్యంగా అనిపించే ప్రతి అల్పాహారం నిజంగా మంచిదే అని అనుకోవద్దు. పోషకాలు సమతుల్యంగా ఉండేలా, జీర్ణశక్తికి అనుకూలంగా ఉండేలా అల్పాహారాన్ని ఎంచుకోవాలి. ఉదయం మీరు ఏమి తింటే అది మీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. కాబట్టి, జాగ్రత్తగా ఆలోచించి తినండి.

## వయసు పెరిగినా కంటి చూపు తగ్గకుండా ఉండాలా.. ఈ చిట్కాలు పాటించండి



వయసు పెరిగే కొద్దీ మన కంటి చూపు మందగిస్తుంటుంది. ముఖ్యంగా సమీప వస్తువులు స్పష్టంగా కనపడకపోవడం, కంటి శుక్లం , రెటీనా మధ్య భాగం దెబ్బతినడం వంటివి సాధారణంగా వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు. ఇంకా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు కూడా కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు పాటిస్తే వృద్ధాప్యం వచ్చినా కంటి చూపును కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### పోషకాల ఆహారం

విటమిన్ , ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, అలాగే పోషకాలు ఉన్న ఆహారాలు కంటికి చాలా ఉపయోగపడతాయి. ఈ పోషకాలు ఆక్సిడేషన్ (శరీరంలో హాని కలిగించే ప్రాసెస్)ను తగ్గించి, రెటీనా ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే ఆకుకూరలు, చేపలు, క్యారెట్, గింజలు ఎక్కువగా తినడం మంచిది.

### నీరుజి

తగినంత నీరు తాగితే కళ్ళు తేమగా ఉంటాయి. ఇది డ్రై ఐ సిండ్రోమ్ (కళ్ళు ఎండిపోయి అసౌకర్యం కలిగించటం)ను తగ్గిస్తుంది. ఇది వృద్ధాప్యంలో చాలా సాధారణం. కాబట్టి, ఎక్కువగా నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండండి.

### స్క్రీన్ ఎక్కువగా చూడకండి

కంప్యూటర్, ఫోన్ స్క్రీన్ ఎక్కువగా చూస్తే కళ్ళు అలసిపోతాయి. అందుకే 20-20-20 నియమం పాటించండి. అంటే ప్రతి 20 నిమిషాలకి 20 అడుగుల దూరంలో ఉన్న దేనినైనా 20 సెకన్ల పాటు చూడండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది.

### వ్యాధులను నియంత్రించండి

మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించండి. ఈ వ్యాధులు కంటి రక్తనాళాలకు హాని కలిగించి చూపు కోల్పోవడానికి కారణం అవుతాయి. కాబట్టి మీ చక్కెర, రక్తపోటును తరచూ తనిఖీ చేయించుకుని డాక్టర్ చెప్పిన మందులు సరిగా తీసుకోండి.

### సరైన వెలుతురు

పుస్తకం చదవడం, పని చేయడం వంటి వాటికి తగినంత వెలుతురు ఉండాలి. తక్కువ వెలుతురులో పని చేస్తే కళ్ళ మీద ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, వెలుతురు ఉన్న ప్లేస్‌లో పని చేయండి.

### వ్యాయామం చేయండి

శరీరం ఆరోగ్యంగా ఉండటం కంటి ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే కంటికి సంబంధించిన కొన్ని ప్రత్యేక వ్యాయామాలు కూడా చేయడం వల్ల కంటి శక్తి మెరుగుపడుతుంది. మొత్తానికి, ఈ అలవాట్లు పాటిస్తే వయసు పెరిగినా మీ కంటి చూపును దెబ్బతీయకుండా రక్షించుకోవచ్చు.

## నల్లటి దుస్తులు ఉతికిన వెంటనే రంగు మారితే ఏం చేయాలి? అద్భుతమైన ట్రిక్స్!



ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి.. నలుపు చాలా మందికి ఇష్టమైన రంగు. చాలా మందికి ఖచ్చితంగా ఈ రంగు చొక్కా లేదా దుస్తులు ఉంటాయి. ఈ రంగు బోల్డ్, అందంగా కనిపిస్తుంటుంది. కానీ దానిని ఉతకడం విషయానికి వస్తే, కొంత ఇబ్బందిగా ఉంటుంది. ఎందుకంటే రంగు మారుతుందేమోనన్న భయం ఉంటుంది. అయితే ఉతికిన తర్వాత కూడా అది మురికిగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో దానిని సరిగ్గా ఎలా శుభ్రం చేయాలో తెలుసుకోండి.

### నల్లటి దుస్తులను విడిగా ఉతకండి:

చాలా మంది తెల్లటి దుస్తులను ఇతర దుస్తులతో కాకుండా విడిగా ఉతుకుతారు. కానీ నల్లటి దుస్తులను రంగు దుస్తులతో ఉతుతారు. దీనివల్ల నల్లటి దుస్తులపై పేరుకుపోయిన మురికి ప్రత్యేకంగా కనిపిస్తుంది. తెల్లటి దుస్తుల మాదిరిగానే నల్లటి దుస్తులను కూడా విడిగా ఉతకండి. ఇది వాటి రంగును అలాగే ఉంచుతుంది. ఇతర బట్టల నుండి వచ్చే మురికి కూడా వాటికి అంటుకోదు.

### చల్లటి నీటిలో ఉతకాలి:

వేడి నీటిలో బట్టలు ఉతకడం వల్ల మురికి త్వరగా తొలగిపోతుందని అంటారు కానీ నల్లటి బట్టలు ఉతకేటప్పుడు ఈ తప్పు చేయకండి. వేడి నీటిలో నలుపు రంగు త్వరగా మసకబారుతుంది. అందువల్ల ఈ రంగు దుస్తులను ఎల్లప్పుడూ చల్లటి నీటిలో ఉతకాలి. మీరు వాటిని వాషింగ్ మెషీన్‌లో ఉతికినా లేదా చేతితో ఉతికినా. ఇది ముందు వైపు రంగును ఎక్కువసేపు చెక్కుచెదరకుండా ఉంచుతుంది.

### అల్యూమినియం ఫాయిల్ వాడండి:

వాషింగ్ మెషీన్‌లో ఎల్లప్పుడూ తేలికపాటి డిటర్జెంట్ ఉంచండి. మెషీన్‌లోని డిటర్జెంట్ బాక్స్‌లో ఉంచడం మర్చిపోవద్దు ఎందుకంటే సబ్బు అందులో పేరుకుపోయి బట్టలకు అంటుకుంటుంది. నల్ల రంగు దుస్తులను మెషీన్‌లో మాత్రమే ఉంచండి. దీని తర్వాత అల్యూమినియం ఫాయిల్ బాల్‌ను తయారు చేసి మెషీన్‌లో ఉంచండి. ఇది బట్టలపై స్టాటిక్ విద్యుత్‌ను విడుదల చేస్తుంది. దీని కారణంగా ధూళి లేదా దారపు ఫైబర్‌లు బట్టలకు అంటుకోకుండా ఉంటుంది

### వెనిగర్ కలిపి కడగాలి:

నల్లటి బట్టలు ఉతకేటప్పుడు 1 చెంచా తెల్లటి వెనిగర్‌ను డిటర్జెంట్‌తో పాటు వాషింగ్ మెషీన్‌లో కలపండి. మీరు చేతితో బట్టలు ఉతుకుతున్నప్పటికీ, నీటలో వెనిగర్ కలపండి. ఈ నీటిలో బట్టలను కొంతసేపు నానబెట్టండి. ఇది నల్లటి రంగును లాక్ చేస్తుంది. అంటే ఉతికిన తర్వాత కూడా బట్టల నుండి రంగు మసకబారదు. వాటి మెరుపు చెక్కుచెదరకుండా ఉంటుంది.


### ఎండలో నేరుగా ఆరబెట్టవద్దు:

తరచుగా ప్రజలు బట్టలు ఉతికిన తర్వాత వాటిని ఎండలో నేరుగా ఆరబెడతారు. నల్లటి బట్టలతో ఈ తప్పు చేయకండి. అవి ఒక్కసారి ఉతికితే నీరసంగా, నిర్జీవంగా కనిపించడం ప్రారంభిస్తాయి. వాటిని ఎల్లప్పుడూ నీడలో ఆరబెట్టండి. ఇది సూర్యకిరణాలు నేరుగా బట్టలపై పడకుండా నిరోధిస్తుంది. బట్టల రంగు, నాణ్యత క్షీణించదు.

### ఉప్పు వాడండి

ఉప్పును ఆహారంలో మాత్రమే ఉపయోగించరు. ఇంటి పనులలో కూడా ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నల్లటి దుస్తులను కొత్తగా ఉంచడంలో సహాయపడుతుంది. ఒక బకెట్‌లో ఉప్పు వేసి అందులో నల్లటి దుస్తులను ఉతకాలి. ఇది రంగు మసకబారకుండా నిరోధిస్తుంది. మెరుపు కొత్తదిగా ఉంటుంది. అటువంటి దుస్తులను చేతితో ఉతకడం ఎల్లప్పుడూ మంచిది. ఇది బట్టల నాణ్యతను చెడగొట్టదు. అలాగే నల్లటి బట్టలు ఎక్కువ కాలం ఉంటాయి. మీరు వాటిని యంత్రంలో ఉతుకుతుంటే వాటిని సున్నితమైన రీతిలో ఉతకడం మంచిది.

## వర్సిటీల ప్రక్షాళన ఇలా మొదలుకావాలి



కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో విశ్వవిద్యాలయాలను శుద్ధి చేయాలని ఆంధ్రజ్యోతిలో ఇటీవల ఒక రచయిత రాశారు. విశ్వవిద్యాలయాలకు రాజకీయ వాతావరణం కాకుండా విద్యా వాతావరణం అవసరమనేది నిజం. తదనుగుణంగా, అతిథి అధ్యాపక వ్యవస్థ ప్రక్షాళనతోనే ఆ కార్యాచరణ మొదలుకావాలి. ఒక విశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుల సగటు వయస్సు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉంటుంది. కొన్ని సందర్భాల్లో 55 సంవత్సరాల వరకూ ఉంటుంది. వారు దాదాపు 20 ఏళ్ల క్రితం తమ పీహెచ్‌డీలను పూర్తి చేసుకొని ఉంటారు. అయినా వారు దేశంలోని ప్రభుత్వ/ప్రైవేట్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవిని పొందలేకపోయారంటే, సమర్థత కొరవడడం వల్ల, వారు రాష్ట్రం వెలుపల ఏ పదవికీ దరఖాస్తు చేసుకోలేదని భావించవచ్చు. ఇక, ఈ అతిథి అధ్యాపకులలో ఎంతమంది లేదా పరీక్షలో అర్హత సాధించారు? చాలా తక్కువ. అర్హత సాధించిన వారు కూడా అనేక ప్రయత్నాల తర్వాతే క్లియర్ చేశారు. ఉదాహరణకు 2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం స్క్రీనింగ్ పరీక్షను నిర్వహించినప్పుడు అతిథి అధ్యాపకులలో ఎక్కువమంది ఈ పరీక్షలో అర్హత సాధించనేలేదు. పైగా వీరిలో చాలామంది ఆంగ్లంలో ఉపన్యసించలేరు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 79 దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులున్నారు. తరచుగా వారు ఈ అతిథి అధ్యాపకులు అర్థం కాని ప్రాంతీయ భాషలో తమకు బోధిస్తున్నారని వైస్ ఛాన్సలర్‌కు ఫిర్యాదులు చేశారు. అతిథి అధ్యాపకులు భారతీయ విద్యార్థులు కాపీ చేయడాన్ని ప్రోత్సహిస్తారని కూడా విదేశీ విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఒక విద్యార్థి కాపీ చేయడానికి సహకరిస్తూ ఒక గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యుడు పట్టుబడ్డాడు కూడా. ఈ అధ్యాపకుల్లో అత్యధికులు ఆంగ్లంలో వ్యాసం రాయలేరు, ఆంగ్లంలో పుస్తకం చదవలేరు. కొంతమంది గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులకు ఉన్నత విద్యలో మార్పు గురించి అవగాహన లేదు. వీరిలో చాలామంది దేశంలోని ఉన్నతవిద్యా సంస్థలను సందర్శించలేదు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సెమినార్ పత్రాన్ని సమర్పించలేదు. విశ్వవిద్యాలయాలలోని అతిథి అధ్యాపకులలో ఎక్కువ మంది రాజకీయ లేదా కుల కారణాల ద్వారా ప్రవేశించారు. అతి తక్కువమంది మాత్రమే అర్హతల కారణంగా విశ్వవిద్యాలయాలలో చేరారు. ఇచ్చిన మొదటి నివేదికలోని సిఫార్సులలో ఒకటి విశ్వవిద్యాలయంలో 'ఇన్ బ్రీడింగ్' తగ్గించడం. అంటే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల వంటి విశ్వవిద్యాలయ పోస్టులను రాష్ట్రం వెలుపలి వ్యక్తులతో భర్తీ చేయాలి. ఆ సిఫార్సుకు వ్యతిరేకంగా, స్థానిక వ్యక్తులనే నియమిస్తున్నారు. వాస్తవానికి, అతిథి అధ్యాపకులలో ఎవరికీ సేజ్, రౌట్లెడ్జ్, స్ప్రింగర్ వంటి అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన జర్నల్స్‌లో ప్రచురణలు లేవు. అనర్హులైన అతిథి అధ్యాపకులను తొలగించడం ద్వారా విశ్వవిద్యాలయాల ప్రక్షాళన ప్రారంభించాలి. విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికి కొత్త ప్రభుత్వం విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల సమగ్ర ఎంపిక ప్రక్రియ చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు గత వైభవాన్ని తిరిగి పొందాలి. ముఖ్యంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం దాని వందవ సంవత్సరంలో సంస్కరణలను చేపట్టాలి. భావితరాలకు రోల్ మోడల్‌గా మారే విద్యా పదవుల్లో ప్రతిభ ఉన్న వ్యక్తులను నియమించాలి.

## బాలకార్మికతకు అంతమెప్పుడు



ఈ రోజు అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేకదినం. అంటే బానిస సంకెళ్ళను తెంచుకొని, మూసిన కనురెప్పలు విప్పుకొని, రెక్కలు కట్టుకొని స్వేచ్ఛా విహంగాలై చిన్నారులు ఎగిరిపోవాల్సిన రోజు ఇది. ఈ ప్రపంచంలో అత్యంత దయనీయమైన విషయం ఏదైనా ఉందీ అంటే అది బాలకార్మిక వ్యవస్థ. రేపటి తరం అని మురుస్తున్న ఆ భవిష్యత్ తరం వేరే దిక్కులేక అన్నమో రామచంద్రా అంటూ రోడ్డున పడడం ప్రపంచంలో అన్నింటినీ మించిన విషాదం. పాపం, పుణ్యం, ప్రపంచ మార్గం ఏదీ తెలియని బాలలు మోయలేని భారాన్ని మోస్తున్నారు. పలకా బలపం పట్టాల్సిన చేతులు పత్తి చేలల్లో మగ్గిపోతున్నాయి. చెంగు చెంగున గంతులు వేయాల్సిన బాల్యం ఇటుక బట్టీల్లో మసిబారిపోతోంది. కాఫీ హొటళ్లలో, కారా?నాల్లో, ఇంకా కాదంటే ఖరీదైన ఇళ్ళల్లో పసిబతుకులు వసివాడి పోతున్నాయి. ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా 160 మిలియన్ల మంది బాలలు బాలకార్మిక వ్యవస్థ విషవలయంలో చిక్కుకున్నారని యూనిసెఫ్ లెక్కలు తెలియజేస్తున్నాయి. దీనర్థం ప్రపంచంలోని ప్రతి పదిమందిలో ఒక పసిప్రాణం బాలకార్మిక వ్యవస్థకు బలైపోతోంది. ఇది స్వయంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన గణాంకాలు. బాలలను శారీరకంగా, మానసికంగా, సామాజికంగా అణచివేసి, శ్రమదోపిడీకి పాల్పడుతున్న ధనిక, పెట్టుబడీదారీ వర్గం బాలకార్మిక వ్యవస్థను పెంచి పోషిస్తోంది. బట్టీల్లోనూ, గనుల్లోనూ, కారా?నాల్లోనూ, కార్యాలయాల్లోనే కాదు... చివరకు అక్రమ రవాణా ద్వారా చిన్నారులపై లైంగిక దోపిడీ కూడా సర్వసాధారణంగా మారిపోయింది. దీన్ని అడ్డుకునేందుకు అరాకొరా చర్యలే తప్ప, పూర్తిస్థాయిలో, చిత్తశుద్ధితో జరుగుతున్న పనులు చాలా తక్కువ. బాలకార్మిక వ్యవస్థకు ప్రధానమైన కారణం పేదరికం. రెక్కలు ముక్కలు చేసుకున్నా కడుపు నిండని జీవితాలు చిట్టి చేతుల చిన్నారులను పనుల్లోకి దింపుతున్నాయి. దీనికి తోడు నిరక్షరాస్యత చిన్నారులను బడులవైపు కాకుండా పనుల వైపు మళ్ళిస్తోంది. యావత్ ప్రపంచాన్ని కుదిపేస్తోన్న చైల్డ్ లేబర్ సమస్యని ప్రపంచ దేశాలు దశాబ్దాల క్రితమే గుర్తించినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన గణాంకాలకే పరిమితమైంది. ఈ నేలపైన పుట్టిన ప్రతి బిడ్డకీ జీవించే హక్కు ఉంటుంది. బాలలకు విద్య, ఆరోగ్యం... రాజ్యాంగం కల్పించిన హక్కులు. బాలకార్మిక వ్యవస్థ చిన్నారుల ప్రతి హక్కునీ హరించివేస్తోంది. కానీ పేదరికంలో జన్మించిన ప్రతి చిన్నారికీ ఇవేవీ వర్తించడం లేదు. బాలకార్మిక నిషేధ చట్టం పనితీరు, చట్టానికి వ్యతిరేకంగా పనిచేయించుకుంటున్న వారికి వేస్తున్న శిక్షలను బట్టి అంచనా వేయవచ్చు. ఇక స్వంత కుటుంబాల్లోనే బాలకార్మికులుగా మిగిలిపోతున్నవారు మన దేశంలో కోకొల్లలు. తల్లిదండ్రులు కూలికిపోతే, బడిమానేసి, బిడ్డల సంరక్షణ చేస్తున్న చిన్నారుల సంఖ్య మనదేశ పాలకుల లెక్కలకు అందనిది. బడ్జెట్ కేటాయింపుల్లో దేశంలో సంగతి సరే, ప్రపంచవ్యాప్తంగా చూసినా సామాజిక రక్షణ నగదు ప్రయోజనాలు (సోషల్ ప్రొటెక్షన్ క్యాష్ బెనిఫిట్స్) పొందుతున్న బాలలు 26.4 శాతం మాత్రమే. ఇక పేదల ఇళ్ళు గడవని స్థితిలో ప్రభుత్వ పథకాల కోసం ఎదురుచూస్తున్న స్థితి. పేదలు బతుకు గడవని స్థితిలో తమ బిడ్డలనే బానిసలుగా మారుస్తున్నారు. దీన్ని అడ్డుకోవడానికి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడం తప్ప మరో మార్గమే లేదు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టం చేసి చేతులు దులుపుకునే పరిస్థితి నుంచి దేశం బయటపడాలంటే బడ్జెట్ కేటాయింపులపై దృష్టి సారించాలి. అలాగే వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ, నైపుణ్యం లేమితో బాధపడుతున్న మన దేశంలో భవిష్యత్ తరాల చదువుకి ప్రాధాన్యత అత్యంత ఆవశ్యకం. చిన్నారులను విజ్ఞానవంతులుగా తయారుచేయడంలో తొలి అడుగు అక్షరాస్యతను పెంపొందించడం. బడుల నుంచి దూరమవుతోన్న బాలలను గుర్తించి పాఠశాలల్లోకి వారు అడుగిడే ప్రయత్నం చేయడం. నాణ్యమైన చదువుని పిల్లలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయం గుర్తించే వరకూ సమైక్యంగా పోరాడటం. ఇందుకు సుదీర్ఘ కార్యాచరణని రూపొందించుకొని ముందుకు సాగాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com